# 5

# ద్వితీయోపదేశకాండము: మోషే యొక్క వీడ్కోలు ప్రసంగం

**చదువవలసిన అధ్యాయాలు:** 1–8, 17, 18, 24, 27, 28, 30–32, 34.

**శీర్షిక**

"Deuteronomy" అనేది సంయుక్త గ్రీకు పదం. దీనికి అక్షరార్థంగా "రెండవ చట్టం." (రెండవ ధర్మశాస్త్రం) (దీన్ని తెలుగులోనికి ద్వితీయోపదేశకాండం అని తర్జుమా చేశారు). ఏదియెలాగున్నా, యిది రెండవ ధర్మశాస్త్రం కాదు, గాని రెండవసారి యివ్వబడిన (మరల చెప్పబడిన) ధర్మశాస్త్రమైయుంది. పది ఆజ్ఞలు ఇవ్వబడిన రమారమి 40 సంవత్సరాలకు, గౌరవనీయుడైన మోషే అనే నాయకుడు అటు ధర్మశాస్త్రాన్ని, యిటు అరణ్యంలో జరిగినదానిని రివ్యూ చేశాడు.

**పూర్వ చరిత్ర**

అరణ్య సంచారాలు అంతరించాయి. ఇశ్రాయేలీయులు యొర్దాను నది తూర్పు తీరానికి వచ్చి చేరుకొని, వాగ్దాన భూమికి వెళ్ల సిద్ధమైయున్నారు. నాయకత్వము తన సహకారియైన యెహోషువ చేతికి వెళ్లక ముందు, మోషే అనేక సంగతులు వారికి చెప్పగోరాడు. అతని "వీడ్కోలు సందేశంలో" నాలుగు ప్రసంగాలు ఒకదానివెంట ఒకటి దగ్గరగా కూర్చబడ్డాయి (అవుట్‌లైన్ విభాగాలను గుర్తించు).

ద్వితీయోపదేశకాండములోని అత్యధికమైన భాగానికి లేఖకుడు మోషేయే, కాని చివరిలో మోషే యొక్క మరణం దాఖలు చేయబడినందున, చివరి మాటలను ఎవరో ఒకరు చేర్చియుంటారు. తరువాత పుస్తకాన్ని యెహోషువ వ్రాసియుంటే, చివరి మాటలు అతనిచే వ్రాయబడియుండవచ్చు.

ద్వితీయోపదేశకాండములో ఎక్కువ భాగం తిరిగి చెప్పినదైనందున, దాన్ని అలక్ష్యం చేసే శోధన కలుగుతుంది. ఏదియెలాగున్నా, ప్రభువైన యేసు శోధింపబడినప్పుడు, ఆయన కోట్ చేసిన గ్రంథం ద్వితీయోపదేశకాండమే (మత్తయి 4:4, 7, 10; ద్వితీయోపదేశకాండము 6:13, 16; 8:3). కంఠస్థం చేయునంతగా ఆ గ్రంథం ప్రాముఖ్యమైనదని ప్రభువైన యేసు తలంచినప్పుడు, దాన్ని మనం అలక్ష్యం చేయకుండ చూచుకొందాం.

**అవుట్‌లైన్**

I. పరిచయము: చారిత్రక రివ్యూ (1–4).

II. ధర్మశాస్త్రాన్ని రివ్యూ చేసి, వివరించి, వర్తింపజేశాడు (5–26).
   A. వెనుకకు తిరిగి చూచి: ధర్మశాస్త్రం రివ్యూ చేయబడింది (5–11).
      1. ధర్మశాస్త్రము యొక్క ప్రాథమిక పూర్వ చరిత్రను తిరిగి చూడడం జరిగింది (5–7).
         ఎ. ధర్మశాస్త్రానికి ఆధారం: పది ఆజ్ఞలు (5).
         బి. విధేయతకు ఆధారం: దేవుని ప్రేమ (6)!
         సి. పవిత్రతకు ఆధారం: కనానీయులను వారి విగ్రహాలను లయపరచడం (7).
      2. నిర్గమకాండాన్ని అరణ్య ప్రయాణాన్ని తిరిగి చూచి, కొన్ని అభ్యాస సంబంధమైన వర్తింపులు చేయడం (8–11).
   B. ముందుకు చూస్తూ: కనాను దేశంలో వారు ఉండబోయే పరిస్థితికి ధర్మశాస్త్రంలోని భాగాలను వివరించి వర్తింపజేయబడింది (12–26).

III. "కోరుకునేది మీ యిష్టం: దేవునికి లోబడి దీవెన పొందండి దేవునికి అవిధేయులై శపింపబడండి" (27–30).
   A. ఏబాలు కొండపై ధర్మశాస్త్రం దాఖలు చేయబడాలి (27).
   B. వారి యిష్టాలను మరియు వాటి పర్యవసానాలను అవుట్‌లైన్ చేయబడ్డాయి (28).
   C. దేవునితో వారి నిబంధన గుర్తు చేయబడింది (29).
   D. "ఇవి సంభవించినప్పుడు … జ్ఞాపకముంచుకోండి" (30).

IV. ముగింపు: మోషే యొక్క చివరి దినాలు (మరియు చివరి మాటలు) (31–34).
   A. మోషే యొక్క 120వ జన్మ దినం (31–33):
      1. ధర్మశాస్త్రం ముగించబడింది; ఒక కీర్తన (31, 32).
      2. గోత్రాలను మోషే ఆశీర్వదించుట (33).
   B. మోషే కొండ శిఖరానికి వెళ్లుట, కనానును తిలకించుట, మృతినొందుట, తెలియబడని చోట సమాధి చేయబడడం (34).

**ద్వితీయోపదేశకాండమునుండి పాఠాలు**

మహా గొప్ప పాఠాలలో ఒకటి మోషే జీవితం. వాగ్దాన భూమిలో తాను ప్రవేశింపకూడదని అతడు చెప్పబడినా, దానితో కలతచెంది బాధ్యతలను మానుకోలేదు. చివరివరకు అతడు నమ్మకంగా ఉండిపోయాడు!

6:4-9లో కన్పించే Shema హెబ్రీ మతానికి గుండెవంటిది. ఈ మాటలను శుభప్రదమైన ప్రతి సందర్భంలోను భక్తిగల యూదులు పలికేవారు (పలుకుతారు). "ధర్మశాస్త్రంలో ప్రధానమైన ఆజ్ఞ" ఏదని ప్రభువైన యేసును అడిగినప్పుడు (మత్తయి 22:35-38) ఆయన ఈ లేఖన భాగాన్ని కోట్ చేశారు: "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన **ప్రభువు**ను ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ" (38 వ.).

28వ అధ్యాయంలో దేవునికి లోబడినప్పుడు దీవెనలు వస్తాయి, అవిధేయులైనప్పుడు మనం మనమీదికి శాపాలను తెచ్చుకుంటామని శక్తివంతమైన భాగముంది. 28వ అధ్యాయాన్ని తిరిగి చదువు తరువాత యూదుల చరిత్రను గూర్చి ఆలోచించు. దేశం (జనాంగం)గా వారికి ఏమి సంభవించిందో అది ముందుగా చెప్పుతుంది.

క్రీస్తు జీవితానికిని, ద్వితీయోపదేశకాండానికిని మధ్య అనేక బంధాలున్నాయి. గతంలో మనం చూచినవాటికి తోడు, 18:15-19 మరియు 21:23లను చూడు.

---

## దేవుని ప్రేమించునట్టు పిల్లలకు నేర్పుట
## (ద్వితీయోపదేశకాండము 6:4-9)

ద్వితీయోపదేశకాండము 6:4-9 యూదులకు కేంద్రమైనదైయుంది. 4వ వచనం *Shema* అని పిలువబడేది "వినుము" అనే మాటకు అది హెబ్రీ పదం, ఆ వచనానికి తొలి పదమైయుంది. కాలక్రమంలో, Shema విస్తరింప చేయబడి 9వ వచనంవరకు, దానికి సంబంధించిన రెఫరెన్సులు కొన్నిసార్లు చేర్చబడతాయి. "ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను అనే సవాలు దానివెంట చేర్చబడింది. యూదులకు అది యుద్ధ ధ్వని మరియు మృత్యువు నెదుర్కొనే ప్రార్థనయైయుంది. ఏకేశ్వరవాదానికి అది అత్యుత్తమమైన ప్రతిపాదనయైయు, అద్వితీయ దేవునితో వ్యక్తి యొక్క బాంధవ్యమునైయుంది.

క్రైస్తవులకు ఈ లేఖన భాగం ప్రాముఖ్యమైనదైయున్నట్టు ప్రభువైన యేసు నొక్కి చెప్పారు (మత్తయి 22:37-40). మనలో ఉన్న సమస్తముతో దేవుని ప్రేమించేలా ఆయన మాటలు మనలను సవాలు చేస్తాయి - ఆలాగే చేయునట్లు మన పిల్లలకు ఉపదేశింప వలసినవారమైయున్నాం.

I. దేవుని ప్రేమించునట్టు మనం పిల్లలకు ఎందుకు ఉపదేశించాలి.
   A. దేవునికి లోబడడంలో ప్రేమామయుడైన దేవుడు పని కలిగియున్నాడు - క్రైస్తవుడుగా మారడంలో సహా (యోహాను 14:15; 1 యోహాను 5:3; రోమా 6:17, 18; 1 కొరింథీయులకు 13:1-3).
   B. క్రైస్తవుడుగా *సంతోషంగా* ఉండడానికి ప్రేమయైయున్న దేవుడు

అవసరం (1 యోహాను 4:18; రోమా 8:28).

C. మనలో ఎక్కువ మందికి మరణంవరకు నమ్మకంగా ఉండడానికి దేవుడు ప్రధానంగా లింకు చేయబడ్డాడు (ప్రకటన 2:10; 2:4).

II. దేవుని ప్రేమించునట్లు మనం మన పిల్లలకు ఎలా ఉపదేశించగలం (6:4–9)?

A. మనమే మొదట దేవుని ప్రేమించడంతో ఆరంభిస్తాం (5, 6 వచనాలు).

1. మొదట మనం మన వ్యక్తిత్వమంతటితో దేవుని ప్రేమించాలని చెప్పబడ్డాం 6:4–9లో – తరువాత పిల్లలకు ఉపదేశించాలి. పిల్లలు దేవుని ప్రేమించాలంటే, మనలో ప్రేమ ఉన్నట్టు వారు కనుగొనవలసియుంది.

2. మనం దేవుని ఎలా ప్రేమించగలం? “ఆయనే మొదట మనలను ప్రేమించెను *గనుక* మనము ప్రేమించుచున్నాము” (1 యోహాను 4:19).

ఎ. బైబిలునుండి మనము దేవుని ప్రేమను నేర్చుకొందాం – దేవుడు మన పక్షంగా చేసినదానినంతటిని ధ్యానించుదాం.

బి. మనం దేవుని ప్రేమిస్తున్నట్టు మన క్రియలను చూపుదాం. మన పూర్ణ బలముతో ఆయనను ప్రేమించుదాం (ప్రకటన 2:5).

B. అప్పుడు మన ప్రేమను మన బిడ్డలతో పంచుకుందాం (7 వ.).

1. తమంతట తామే మన పిల్లలు ఆ ప్రేమను తెలిసికోలేరు; మనం వారికి ఉపదేశించాలి.

2. అన్నివేళల మనం వారికి ఉపదేశించవలసియుంటుంది: నడచునప్పుడు, నిలుచునప్పుడు, కూర్చున్నప్పుడు, పండుకొన్నప్పుడు! కొన్ని సలహాలు:

ఎ. అన్ని తరగతులు, యువకుల సంఘ కార్యక్రమాలన్నీ ఉపయోగించుకో.

బి. భక్తికి సంబంధించిన గృహ కూడికలు.

సి. ప్రతి సందర్భాన్ని ఉపదేశించే సందర్భంగా మార్చుకో: మంచి విషయాలు, చెడ్డ సమయాలు, ఇంటి లోపల, వెలుపట ప్రకృతిలో, బాంధవ్యాలకు సంబంధించి (1 యోహాను 4:11).

డి. దేవునికి లోబడునట్లు మనం మన పిల్లలకు నేర్పించవలసియుంటుంది; విధేయత లేకుండ ప్రేమ కలిగియుండే అవకాశం లేదు (1 యోహాను 5:3).

C. చివరిగా, ప్రేమగల వాతావరణాన్ని మనం మన పిల్లలకు ఏర్పాటు

చేయాలి (8, 9 వచనాలు).

1. ఈ మాటలను నీ చేతికి, కళ్ళమధ్య, ద్వారబంధం మీద రక్షగా కట్టుకోవాలి. *Phylacteries* అనే పదాన్ని యూదులు కొత్తగా వాడారు (ఇది "రక్షణ" అని అర్థం ఇచ్చే గ్రీకు పదం), వాళ్ళు ఈ పదాన్ని చిన్న డబ్బాలలో ఉంచి, నుదిటిమీద, చేతికి కట్టుకునేవారు (మత్తయి 23:5). మోషే చేతులు ప్రేమను తెలుపునట్లు ప్రేమ సూత్రాన్ని చేతులకు కట్టుకోమన్నాడు. మెదడులోని ఆలోచనలకు ప్రేమ కలిగేటట్లు తలమీద, ఇల్లు ప్రేమతో నిండునట్లు ద్వారబంధం మీద ఉంచుకోమన్నాడు.
2. మన గృహము ప్రేమతో నింపబడునట్లు కొన్ని సలహాలు:
   ఎ. దేవునిపట్ల మన ప్రేమను మన పిల్లలను చూడనిద్దాం.
   బి. తమ పట్ల మన ప్రేమను మన పిల్లలకు చూపుదాం (తీతు 2:4).
      (1) ఎల్లవేళల "వారి క్షేమాన్ని వెదకుదాం" (*agape* ప్రేమ భావాన్ని).
      (2) దయ, శాంతము, వగైరాల కలిగియుందాం (1 కొరింథీయులకు 13:4–7).
      (3) ప్రేమతో వారిని క్రమపరచుదాం (హెబ్రీయులకు 12:6, 7, 9).
      (4) క్షమాబుద్ధి ప్రదర్శించుదాం. (తండ్రులకు గమనిక: తన బిడ్డ తండ్రిని చూచే విధానంలో సాధారణంగా దేవుని గూర్చిన ప్రారంభ భావన ఏర్పడుతుంది!)
   సి. ఇంటిలోని ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరిని ప్రేమించే విధానంలో పిల్లలు చూచేలా చేయాలి (ఎఫెసీయులకు 5:25, 28, 33; తీతు 2:4; 1 యోహాను 4:20ని జ్ఞాపకముంచుకో).

ముగింపు

మన జీవితంలోని ప్రతి విషయంలోను లేఖనముల ఉపదేశాన్ని మనస్సులలో నాటునట్లు కృషి చేద్దాం. ఇలా చేయడంవలననే దేవుని ప్రేమించడంలో ఉండే ప్రాముఖ్యతను మనం మన పిల్లలకు ఉపదేశింపగలం.